RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 493 బుధవారం 16 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దు

**కార్టూనిస్ట్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**అరెస్టు నుంచి రక్షణ కల్పించిన సుప్రీం**

**మళ్లీ అభ్యంతరకర పోస్ట్‌లను షేర్ చేయకూడదని వార్నింగ్**



ప్రధాని నరేంద్ర మోదీ, ఆరెస్సెస్ కార్యకర్తల అభ్యంతరకర కార్టూన్లను సోషల్ మీడియాలో షేర్ చేసిన కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఆయనకు అరెస్టు నుంచి రక్షణ కల్పించింది. సామాజిక మాధ్యమాల్లో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, ఆర్టిస్ట్‌లు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు పెడుతున్నారంటూ ఈ సందర్భంగా సుప్రీం కోర్టు మండిపడింది.



# పాపం మంత్రి

## సొంత జిల్లాలోనే వివేక్‌కు 'నో ఎంట్రీ'!

ప్రేమ్‌సాగర్ రావు వర్గం నుంచి వివేక్‌కు తీవ్ర నిరసన

"నా నియోజకవర్గంలో నేనే రాజు" ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు ప్రకటన

అధిష్టానానికి చేరిన పంచాయితీ...బెడిసికొట్టిన బుజ్జగింపులు .

వివేక్ వెంకటస్వామి పర్యటనల్లో వ్యూహాత్మక మార్పు.

ఉమ్మడి ఆదిలాబాద్‌లో హాట్ టాపిక్.

> సాధారణంగా ఒక రాష్ట్ర మంత్రికి రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉంటుంది. కానీ, తెలంగాణలో ఓ మంత్రి మాత్రం తన సొంత పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గంలోకి కాలు పెట్టలేకపోతున్నారు. కాదు, కాదు.. కాలు పెట్టనివ్వడం లేదు! మంత్రి తమ నియోజకవర్గంలోకి రావొద్దంటూ సొంత పార్టీ నేతలే హెచ్చరించడంతో, ఆ మంత్రి ఆ నియోజకవర్గం వైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇటీవలే కొత్తగా మంత్రి వర్గంలోకి వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి సొంత పార్టీ కాంగ్రెస్‌లోనే, పైగా సొంత జిల్లాలోనే తీవ్ర తలనొప్పులు మొదలయ్యాయి.

**ఆదిలాబాద్, జూలై 15**

ఎన్నికల వరకు వేరే పార్టీలో ఉన్న వివేక్ వెంకట్‌స్వామి ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీలో చేరగానే తనకు, తన అన్న వినోద్‌కు ఎమ్మెల్యే టిక్కెట్‌లు, తన కొడుకు వంశీకి పెద్దపల్లి ఎంపీ టిక్కెట్‌ను సాధించుకున్నారు. తండ్రీకొడుకులు ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిచారు. ఇది ఒకెత్తు కాగా, కొద్ది రోజుల కిందట జరిగిన మంత్రివర్గ విస్తరణలో వివేక్ మంత్రి కూడా అయ్యారు. అయితే, ఇక్కడే వివాదం మొదలైంది. ఇన్ని రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాను ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సైతం ఎన్నో కేసులు ఎదుర్కొని కాంగ్రెస్‌ను పటిష్టం చేశానని ప్రేమ్‌సాగర్ రావు చెబుతున్నారు. భట్టి విక్రమార్క 'పీపుల్స్ మార్చ్ పాదయాత్ర', ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను సైతం విజయవంతం చేయడంలో ప్రేమ్‌సాగర్ రావు కీలకపాత్ర పోషించారు. అయినా అధిష్టానం తమను కాదని వివేక్‌కు మంత్రి పదవి

మిగతా 2లో

# 'శుభ' స్వాగతం

**సురక్షితంగా పుడమికి చేరుకున్న శుక్లా అండ్ టీమ్**

**వోమగాములను సేఫ్‌గా భూమికి తీసుకొచ్చిన డ్రాగన్ 'గ్రేస్' క్యాప్సూల్**




అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారత కీర్తి పతాకాన్ని సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా పుడమికి తిరిగొచ్చాడు. శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో నుంచి బయల్దేరిన క్రూ డ్రాగన్ 'గ్రేస్' క్యాప్సూల్‌లో జులై 15న మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది.

## రష్యా ఇంధనం కొంటే 500శాతం టారిఫ్‌లు

**భారత్, చైనాకు అమెరికా స్ట్రాంగ్ వార్నింగ్**

2





## పారిశ్రామిక విప్లవానికి ప్రభుత్వం అండ

**ఫార్మా, వ్యాక్సిన్ రంగాల్లో తెలంగాణ అగ్రగామి**

**పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్**

**జనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు ఆహ్వానం**

**ఐకార్ బయాలజిక్స్ యూనిట్ భూమిపూజలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటనలు**

హైదరాబాద్: పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, రాయితీలు, అనుమతులు త్వరగా మంజూరు చేస్తూ సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్లోబల్ పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్ వైపు ప్రపంచం చూస్తున్న తరుణంలో, తెలంగాణ అత్యుత్తమ గమ్యస్థానంగా నిలవాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**పారిశ్రామిక ప్రగతికి సంకల్పం:**

**రూ.3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శామీర్‌పేట్‌లోని జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ కొత్త యూనిట్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలను

మిగతా 2లో

# వారసత్వ చిచ్చు

కొండా సుష్మితా ఎంట్రీతో హాట్ హాట్‌గా రాజకీయాలు!

సుష్మితా సోషల్ మీడియా బయోతో రాజుకున్న రాజకీయ ప్రకంపనలు

కుమార్తె రాజకీయ భవిష్యత్తుపై కొండాదంపతుల భిన్నాభిప్రాయాలు

క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు...అధిష్టానం చేతిలో భవితవ్యం

సుష్మితా ఎంట్రీపై కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం కీలకం.



**వరంగల్ జులై 15**

వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు ప్రస్తుతం కొండా దంపతుల ఎపిసోడ్‌తో మరింత హాట్‌హాట్‌గా మారాయి. కొండా సురేఖ, కొండా మురళి దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ రాజకీయ రంగ ప్రవేశం గురించిన చర్చ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలను సృష్టిస్తోంది. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా, ఇటీవల తన సోషల్ మీడియా బయోలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం ఈ చర్చకు ఆజ్యం పోసింది.

**'పరకాల ఆస్పిరెంట్'తో మొదలైన అలజడి:**

కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా

మిగతా 2లో

## గవర్నర్ వద్దకు పంచాయతీరాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్


**స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వీలుగా ఆర్డినెన్స్**




## కాల్పుల కలకలం

**మలక్‌పేటలో శాలివాహన నగర్‌లోని పార్క్ వద్ద దుండగులు కాల్పులు**

**అక్కడిక్కడే మృతి చెందిన సీపీఐ నేత చందు నాయక్**




హైదరాబాద్‌లోని మలక్‌పేటలో కాల్పులు కలకలం సృష్టించాయి. మంగళవారం ఉదయం శాలివాహన నగర్‌లోని పార్క్ వద్ద చందు నాయక్ అనే వ్యక్తిపై దుండగులు కాల్పులు జరిపారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన చందూనాయక్ అక్కడికక్కడే మరణించారు.

## గవర్నర్ వద్దకు పంచాయతీరాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా సర్కారు నిర్ణయంతో రాజ్‌భవన్‌కు చేరింది. పంచాయతీరాజ్ చట్టం-2018లో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణుదేవ్? వర్మకు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్? నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే 285 క్లాజ్?-ఎ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా అమలవుతాయని ఉంది. అందులో 50 శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ చట్టాన్ని సవరించాలని నిర్ణయించారు.
న్యాయశాఖ ఆమోదం తర్వాత : పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు (సెప్టెంబర్ 30) సమీపిస్తున్నందున ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ అమలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, ముఖ్యమంత్రి ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ఆర్డినెన్స్ ముసాయిదాగా పంపించింది.
బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సు : ఆర్డినెన్స్?గవర్నర్ ఆమోదం పొందితే చట్ట సవరణ వెంటనే అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి, స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు గడువు విధించిన సంగతి తెలిసిందే.

## ప్రభుత్వమే విషం పెడితే పిల్లలెవరికి చెప్పుకోవాలి?

### ఇంతటి దుర్భర పరిస్థితుల్లో మీ పిల్లలుంటే చూస్తూ ఊరుకుంటరా?


### గురుకులాలపై నేరపూరిత నిర్లక్ష్యం

### అందుకే ఫుడ్ పాయిజన్లు, మరణాలు

### విద్యార్థుల మృతికి రేవంత్‌దే బాధ్యత

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్, జూలై 15 :** గురుకులాల్లో రాష్ట్ర ప్రభుత్వమే విషం పెడుతుంటే, విద్యార్థులు ఇంకెవరితో చెప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. 'సీఎం రేవంత్‌రెడ్డి తన పిల్లలకు ఇలాంటి దుర్భర పరిస్థితి ఉంటే ఆయన చూస్తూ ఊరుకుంటారా? లేక తగిన చర్యలు తీసుకుంటారా



సమాధానం చెప్పాలని మంగళవారం ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. తెలంగాణ గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై, విద్యార్థుల మరణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఏడాదిలో వెయ్యికిపైగా ఫుడ్ పాయిజన్ ఘటనలు నమోదై, వేలమంది విద్యార్థులు అనారోగ్యానికి గురై, 100 మందికి పైగా విద్యార్థులు మరణించడానికి రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని ధ్వజమెత్తారు. గురుకుల విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

విషాద ఘటనలపై సమీక్షించని సీఎం

గురుకుల విద్యా సంస్థల్లో ఇన్ని విషాద ఘటనలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం ఆయన నియంతృత్వ, అమానవీయ పాలనకు నిలువెత్తు నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు ఒకట్రెండు జరిగితే పొరపాటు అనుకోవచ్చు గాని, వెయ్యి సార్లు వరుసగా జరిగి విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్రలో ఉండటం నేరపూరిత నిర్లక్ష్యం కాక మరేమిటని తూర్పారబట్టారు. ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రిగా కాకుండా, కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్‌రెడ్డి ఆలోచన చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ అంశంపై రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా దృష్టి పెట్టాలని, ఇద్దరు పిల్లల తండ్రిగా తాను కోరుతున్నట్టు పేర్కొన్నారు.సీఎం గతంలో అన్నట్టుగా విద్యార్థుల మరణాలకు ఎవరిని బాధ్యులు చేస్తారు? ఎవరెవరిని ఉరితీస్తారో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గురుకుల విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాల అంశాన్ని గతంలో బీఆర్ఎస్ తరఫున ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లామని గుర్తుచేశారు. తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రతిసారీ మంత్రులు కంటి తుడుపు చర్యలతో పకదారి పట్టించే ప్రయత్నానికి ఒడిగట్టారని మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతుంటే, సర్కార్ మాత్రం దాన్ని రాజకీయం చేసి, ఆ సమస్య తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడి గురుకుల హాస్టళ్లలో చోటుచేసుకుంటున్న దారుణాలకు అడ్డుకట్టవేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దు

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ, ఆరెస్సెస్ కార్యకర్తల అభ్యంతరకర కార్టూన్లను సోషల్ మీడియాలో షేర్ చేసిన కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఆయనకు అరెస్టు నుంచి రక్షణ కల్పించింది. సామాజిక మాధ్యమాల్లో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, ఆర్టిస్టులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు పెడుతున్నారంటూ ఈ సందర్భంగా సుప్రీం కోర్టు మండిపడింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సుప్రీం కోర్టు పేర్కొంది.సోషల్ మీడియాలో ఏం చేసినా ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి కనిపిస్తోందని సుప్రీం కోర్టు పేర్కొంది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని కార్టూనిస్టు హేమంత్ మాలవీయను హెచ్చరిస్తూ అరెస్ట్ నుంచి రక్షణ కల్పించింది. మళ్లీ అభ్యంతరకర పోస్ట్‌లను షేర్ చేస్తే చట్టం ప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉంటుందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటం వల్ల కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్ఎస్ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేశారు. దీంతో హేమంత్ మాలవీయాపై కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ మాలవీయా మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. జులై 3న పిటిషన్?పై విచారణ జరిపిన న్యాయస్థానం దానిని తోసిపుచ్చింది. దీంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.మాలవీయ పోస్టులపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా భావ వ్యక్తీకరణ, వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేసుకోవడమే అని వ్యాఖ్యానించింది. దీంతో తన పోస్టులను తొలగించేందుకు మాలవీయ అంగీకరించారు. దేశంలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ కార్టూన్ ప్రచురితమయ్యిందని హేమంత్ మాలవీయ సుప్రీం కోర్టుకు తెలిపారు. ఆ సమయంలో వ్యాక్సిన్ భద్రతపై వచ్చిన తప్పుడు సమాచారం, ప్రజల ఆందోళనల నేపథ్యంలో ఒక రాజకీయ నాయకుడు, పౌరుడికి టీకాలు వేస్తున్నట్లు వ్యంగ్య చిత్రాన్ని గీసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎవరినీ కించపరిచే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

## 'శుభ' స్వాగతం

ఢిల్లీ: అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారత కీర్తి పతాకాన్ని సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా పుడమికి తిరిగొచ్చాడు. శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో నుంచి బయల్దేరిన క్రూ డ్రాగన్ 'గ్రేస్' క్యాప్సూల్‌లో జులై 15న మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది.జూన్ 26, 2025న భారత వైమానిక దళ టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా (అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం)లో అడుగుపెట్టి చరిత్ర సృష్టించాడు. 39 ఏళ్ల వయసున్న శుక్లాకు వెళ్లిన తొలి భారతీయుడిగా, 634వ వ్యోమగామిగా ఘనత పొందారు. మరో ప్రత్యేకత ఏంటంటే 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయుడూ ఆయనే. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్ష యాత్రలో పాల్గొన్న రెండో భారతీయుడిగా శుక్లా రికార్డుకెక్కారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు విస్తృత పరిశోధనలు జరిపిన అనంతరం నిన్న అంటే జులై 14న సాయంత్రం 4:45 గంటలకు క్రూ డ్రాగన్ 213 'గ్రేస్' క్యాప్సూల్ అన్‌డాకింగ్ ప్రక్రియ నిర్వహించారు. పలు ఆర్బిటల్ ప్రక్రియల అనంతరం మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండ్ అయింది. వెంటనే శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబోర్ కాపు వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు.అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు ఈ చర్యలు తీసుకోనున్నట్లు ఇస్రో పేర్కొంది. అందుకోసం వారం రోజుల పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచనున్నట్లు తెలిపింది. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వివరించింది.

# రష్యా ఇంధనం కొంటే 500శాతం టారిఫ్‌లు

### భారత్, చైనాకు అమెరికా స్ట్రాంగ్ వార్నింగ్

రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతరదేశాలకు షాక్ ఇచ్చేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధమవుతోంది. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారత్ సహా ఇతర దేశాలపై 500 శాతం టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ 50 రోజుల్లో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడంలో విఫలమైతే మాస్కోపై 100 శాతం సెకండరీ టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత యూఎస్ సెనేటర్లు లిండ్స్ గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారత్ సహా ఇతర దేశాలపై కూడా భారీ ఆర్థిక ఆంక్షలు విధిస్తామని లిండ్స్ గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ హెచ్చరించారు. అలాగే రష్యాపై 100 శాతం సెకండరీ టారిఫ్‌లు విధిస్తామన్న ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతించారు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, దీన్ని కీలకమైన ముందడగుగా అభివర్ణించారు. ఈ క్రమంలో యూఎస్ సెనేటర్లు లిండ్స్ గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. "చైనా, భారత్, బ్రెజిల్, ఇతర దేశాలు రష్యా నుంచి చౌకగా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నాయి. ఈ దేశాలు రష్యా యుద్ధ పరిస్థితులను ఆసరాగా చేసుకుంటున్నాయి. రష్యాకు సహాయం చేసే దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించాలి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి అంతిమ అవకాశం చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై సుంకాలు విధించడమే. రాబోయే 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యన్ చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం ద్వితీయ సుంకాలను అమలు చేయాలనే అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం. వీటి లక్ష్యం పుతిన్ శాంతి ఒప్పందానికి వచ్చేలా చేయడమే. రష్యా నుంచి చమురు, గ్యాస్ ను కొనుగోలు చేసి ఉక్రెయిన్‌కు సహాయం చేయని దేశాలపై 500 శాతం వరకు సుంకాలను అమలు చేసే మా ద్వైపాక్షిక రష్యా ఆంక్షల చట్టంపై వైట్‌హౌస్‌తో కలిసి పనిచేస్తాం" అని గ్రాహం, బ్లూమెంటల్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

రష్యాపై ఆంక్షలకు బిల్లు

దక్షిణ కరోలినా రిపబ్లికన్ సెనేటర్ గ్రాహం, డెమోక్రటిక్ సెనేటర్ బ్లూమెంటల్ ఈ ఏడాది ప్రారంభంలో కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టిన ద్వైపాక్షిక బిల్లుపై 85 సహ స్పాన్సర్లకు నాయకత్వం వహించారు. ఈ బిల్లును మాస్కోపై ఆంక్షలను అమలు చేసేందుకు రూపొందిచారు. "భారత్, చైనా, బ్రెజిల్, ఇతర దేశాలను పుతిన్ యుద్ధతంత్రానికి ఆజ్యం పోయకుండా నిరోధించడానికి సెనేటర్ గ్రాహం, నేను రష్యా ఆంక్షల బిల్లు కోసం ఒత్తిడి చేస్తూనే ఉంటాం" అని రిచర్డ్ బ్లూమెంటల్ తన సోషల్ మీడియా హ్యాండిల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుత్తెతో సమావేశం అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రష్యా వైఖరి పట్ల చాలా అసంతృప్తిగా ఉన్నానన్నారు. 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యాపై 100 శాతం సెకండరీ టారిఫ్‌లను విధిస్తామని హెచ్చరించారు. రష్యా వైఖరి పట్ల తాము చాలా అసంతృప్తిగా ఉన్నామని తెలియజేయడానికే నాటో చీఫ్‌తో భేటీ అయ్యానని తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే అమెరికా బిల్లు గురించి ఇటీవలే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందించారు. రష్యాపై బిల్లుకు సంబంధించి భారత రాయబార కార్యాలయం సెనేటర్ గ్రాహంతో సంప్రదింపులు జరిపిందన్నారు. ఇంధనం, భద్రతపై భారత్ తమ ఆందోళనలు, ఆసక్తులను గ్రాహంకు వివరించిందని పేర్కొన్నారు. "సెనేటర్ లిండ్సే గ్రాహం రూపొందించిన బిల్లు భారత ప్రయోజనాలను ఏమైనా ప్రభావితం చేస్తుందాఅని తెలుసుకుంటున్నాం. అందుకే మేము సెనేటర్ లిండ్సే గ్రాహంతో సంప్రదింపులు జరుపుతున్నాం. అమెరికాలోని భారత రాయబారి ఆయనతో చర్చలు జరిపారు. ఇంధనం, భద్రతపై భారత్ ఆందోళనలు, ఆసక్తులను ఆయనకు తెలియజేశాం" అని జైశంకర్ తెలిపారు.

# తెలంగాణలో పారిశ్రామిక విప్లవానికి ప్రభుత్వం అండ

ఉద్దేశించి మాట్లాడుతూ, 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంటే, అందులో తెలంగాణ నుంచి 10 శాతం (%వి%3 ట్రిలియన్) మేర సహకరించాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైన్సెస్ సహా అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టే వారికి అన్ని విధాలా ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్ల తయారీలో తెలంగాణకు ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానం ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని వణికించినప్పుడు, జీనోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సిన్లు తయారు చేసి దాదాపు వంద దేశాలకు సరఫరా చేయడం తెలంగాణకు గర్వకారణమని ఆయన అన్నారు. "ఈరోజు దేశంలో 33 శాతం వ్యాక్సిన్లు, 40 శాతం బల్క్ డ్రగ్స్ తెలంగాణ నుంచే ఉత్పత్తి అవుతున్నాయంటే, ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టిన వారి నిబద్ధత, కృషి ఎంతో ఉంది," అని ఆయన ప్రశంసించారు.

**ఆధునిక విధానాలకు స్వాగతం**

ప్రస్తుతం బయో, ఫార్మసీ రంగంలో ప్రపంచంలోని అత్యంత ఆధునిక విధానాలను అవలంభిస్తున్న పరిశ్రమలను తెలంగాణకు ఆహ్వానించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. జీనోమ్ వ్యాలీలో పెట్టుబడిదారులకు స్వాగతం పలుకుతూ, ప్రభుత్వ పరంగా అన్ని రకాల ప్రోత్సాహకాలను అందిస్తామని, పారిశ్రామికవేత్తల మద్దతు కోరుతూ పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, ఐకార్ మేనేజింగ్ డైరెక్టర్ సూదిని ఆనంద్ రెడ్డితో పాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఐకార్ లోగోను ఆవిష్కరించగా, మంత్రి వివేక్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

## రేవంత్ ఆరు ఫీట్లున్నడా?

**హైదరాబాద్, జూలై 15 :** 'సీఎం రేవంత్‌రెడ్డి ఆరు ఫీట్లు ఉన్నడని మూడు ఫీట్లు అని మాట్లాడుతున్నడా? ఆయనదేమైనా అమితాబ్ బచ్చన్ హైటా?' అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కారును 30 ఫీట్లు భూమిలోకి దించుతున్నాడనే మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని, నిన్న తిరుమలగిరి సభలోనూ రేవంత్‌రెడ్డి పాడిందే పాట అన్నట్టుగా అవే అబద్ధాలు చెప్పారని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు సీఎం వచ్చారు కాబట్టి జగదీశరెడ్డిని తిట్టారని మండిపడ్డారు. తెలంగాణభవన్‌లో మంగళవారం మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్యగౌడ్, కంచర్ల భూపాల్‌రెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ నేతలు కృష్ణారెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, కృష్ణతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం పర్యటనను అడ్డుకుంటామని తాము ఎక్కడా చెప్పలేదని, గోదావరి జలాలను విడుదల చేసిన తర్వాతే రావాలని సూచించామని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి మొనగాడు అయితే తమను ఎందుకు హౌస్ అరెస్టులు చేశారని నిలదీశారు. పింఛన్లు కట్ చేస్తాం, ఇందిరమ్మ ఇండ్లు, డ్వాక్రా రుణాలు ఇవ్వము అని భయపెట్టి తుంగతుర్తి మీటింగ్‌కు ప్రజలను తీసుకొచ్చారని విమర్శించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత ఊర్లో రైతు రుణమాఫీ అయ్యిందో లేదో చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

# శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు తగవు........



ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు తగవు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు తగదని ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజుల కండ్రిగ టిడిపి క్లస్టర్ మంగళవారం మీడియా సమావేశంలో ఖండించారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ వినూతకోట వద్ద పనిచేస్తున్న డ్రైవర్ రాయుడు( శ్రీనివాసులు) హత్య చేశారన్న ఆరోపణలపై ఇంచార్జ్ తో పాటు భర్త చంద్రబాబు నలుగురుపై తమిళనాడు పోలీసులు కేసు నమోదు చేస్తే వారు తమది తప్పేమీ లేదంటూ వారంతా కావాలనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేయించారని ఆరోపించడం సబబు కాదని ప్రశ్నించారు. వినూత డ్రైవర్ హత్యకు ఎమ్మెల్యే కు సంబంధం ఏమిటని కస్టర్ మురళి ప్రశ్నించారు. ఎమ్మెల్యే పై నిరాధారణ ఆరోపణలు చేస్తే జనం తిరగబడే పరిస్థితి తెచ్చుకోవద్దన్నారు. దంపతులు ఏం మాట్లాడుతున్నారో ఏమో వారికే అంతుపట్టడం లేదన్నారు.

# సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి......

ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం :ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.– జనసేన జిల్లా కార్యదర్శి కొట్టేసాయి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా వేదికగా కొన్ని పార్టీలకు చెందిన సంస్థల వారు శ్రీకాళహస్తి జనసేనపార్టీ లో జరిగిన దురదృష్ట ఘటనలపై పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి 1టౌన్ .సి ఐ కి పిర్యాదు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు కువరార్, వుహేష్, గరికపాటి చంద్ర,కవిత,పేట చంద్ర,పేట చిరంజీవి,పగడాల ప్రతాప్,ఈర్ల చిరంజీవి,సురేష్,బద్రి,మోహన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పళ్ల చొరవతో ఇందిరమ్మ పట్టాలు



మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సూచించిన లబ్ధిదారులకు, మంగళవారం రోజున మొదటి విడత కింద మొత్తం నాలుగు వందల ముప్పై ఏడు (437)మందికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు సిద్దిపేట జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో మాకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందాయని ఇందుకు ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాలు కొమురవెల్లి, చేర్యాల, దూలిమిట్ట, మద్దూరు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు( 437)నాలుగు వందల ముప్పై ఏడు మందికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టర్ ఆఫీసులో వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినా ఎమ్మెల్యే పళ్ళ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇప్పించారని ఎప్పుడూ నిత్యం ప్రజలతో కలిసి ఉండే ఎమ్మెల్యే సంపూర్ణ ఆరోగ్యంతో తొందరగా ప్రజా జీవితంలోకి రావాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీషీటర్ ల పై ప్రత్యేకంగా నిఘా సిఐ జయచంద్ర ....

ప్రజాప్రతినిధి//రేణిగుంట:రౌడీషీటర్లు సస్పెక్ట్ లు వారానికి ఒకసారి హాజరవ్వాలి సిఐ జయచంద్ర రేణిగుంట పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ లు వారానికోసారి వచ్చి హాజరవ్వాలని సీఐ జయచంద్ర తెలిపారు. ఆదివారం రేణిగుంట పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ లుకు సిఐ జయచంద్ర కౌన్సిలింగ్ ఇచ్చారు. సక్రమమైన పద్ధతిలో జీవనం సాగించాలని బెదిరింపులు రౌడీయిజలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒకసారి వచ్చి పోలీస్ స్టేషన్లో హాజరవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ జయచంద్ర హెచ్చరించారు.



# చేర్యాల డివిజన్ అంశంపై సీపీఐ మహాసభలో తీర్మానం చేస్తాం

- నేడు హుస్నాబాద్ లో సీపీఐ జిల్లా మహాసభలు
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- సభ జయప్రదానికై చేర్యాలలో విస్తృత ప్రచారం



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో 16న నేడు హుస్నాబాద్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సిద్దిపేట జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి పట్టణంలోని కార్మిక, కర్షకులు, మేధావులకు కరపత్రం అందజేసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ మహా సభలు నిర్వహించి, తద్వారా నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని, భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పదహారు న నేడు బుధవారం హుస్నాబాద్ లో జరిగే జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.ఈ మహాసభల్లో చేర్యాల ప్రాంతం ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ అంశంపై తీర్మానం ప్రవేశపెట్టి భవిష్యత్ పోరాట కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సభలకు సిపిఐ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిరాం భద్రయ్య, పొన్నభాగ్య, జింకల బాలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకుకృషి చేద్దాం.. డాక్టర్ చక్రపాణి

ప్రజాప్రతినిధి//రేణుగుంట:రేణిగుంట జూలై 15: క్షయ వ్యాధి నివారణ కోసం అందరం సంఘటితంగా కృషి చేద్దామని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి . డాక్టర్ చక్రపాణి తెలియజేశారు. మంగళవారం తండ్లం గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులను డాక్టర్ సందర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకుని గ్రామ సచివాలయం నందు ప్రధానమంత్రి టీ. బీ .ముక్తభారత్ అభియాన్ కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంభవించే వ్యాధి అని తెలిపారు. అలాగే ఇది ఒక అంటువ్యాధి అన్నారు. ఇది ఊపిరితిత్తులకు సంబంధించిన, చర్మం నుండి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం , దగ్గుతో పాటు గళ్ళ, దగ్గు వలన రాత్రిపూట చెమటలు పట్టడం, దగ్గుతో పాటు కఫంలో రక్తం పడటం వంటి లక్షణాలు, రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వారు తప్పనిసరిగా గళ్ళపరీక్ష చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మధుమేహం, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, హెచ్.ఐ.వి.తో బాధపడుతున్న వారిలో క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పోషకాహార లోపం సిలికోసిస్ ఉన్నవారిలో ఈ వ్యాధి సోకుతుందని అన్నారు. అదేవిధంగా ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు, గాలి బిందువుల ద్వారా క్షయ వ్యాధి వేరొకరికి వ్యాపించే అవకాశాలు ఉన్నాయని వ్యాధి వచ్చిన వారు తప్పని సరిగా మాస్క్ ధరించుకోవాలన్నారు. క్షయ వ్యాధికి ప్రమాద కారకాలు. పొగాకు అతిగా వాడడం వల్ల క్షయ వ్యాధి బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు ఈ వ్యాధి నిర్ధారణకై కఫం పరీక్ష, ఛాతి ఎక్స్ రే, చర్మము పరీక్షల ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చున్నారు. ఈ క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలల నుండి 9 నెలలు వరకు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా" డాట్ "సహకారంతో ప్రత్యక్ష పర్యవేక్షణ లో మందులను తీసుకోవాలన్నారు. అనంతరం క్షయ వ్యాధి గ్రస్తులు ఎవరైనా డాక్టర్ సలహా మేరకు సకాలంలో మందులు తీసుకోవాలని కోరారు.మందులు తీసుకునేటప్పుడు సిగరెట్లు, ఆల్కహాల్, ఇతర మత్తు మందులు వంటి చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దోమల లార్వా, వాటి వృద్ధి, దోమల వ్యాధులు పై అవగాహన కల్పించారు.అంగన్వాడీ కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, అనురాధ,హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్రరావు సి హెచ్ ఐ ఓ అన్నపూర్ణ, టి.బి. సూపర్వైజర్ , సుమ శ్రీ, ఎం. ఎల్. హెచ్పీ యమున,పద్మ, శిరీష, ఏ.ఎన్.ఎం.రెడ్డెమ్మ, ఆశా కార్యకర్తలు , పాల్గొన్నారు.




# ప్రతి అంగన్వాడీ కార్యకర్త సమయపాలన పాటించాలి

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా : ఎస్ వసంత భాయ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ తిరుపతి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో మొత్తం 12 ప్రాజెక్టులు ఉన్నాయని, 12 ప్రాజెక్టులకు గాను 2492 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ వసంత బాయ్ తెలియజేశారు.ఇందులో 2131 మెయిన్ అంగన్వాడి సెంటర్లు, మిగిలిన 361 మినీ అంగన్వాడి సెంటర్స్ గాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఉన్న 43 మండలాలకు సూపర్వైజింగ్ మానిటరింగ్ లో భాగంగా సిడిపిఓ లు అందుబాటులో ఉన్నారని, ప్రధానంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా పోషక ఆహారంపై దృష్టి పెడుతున్నామని, ఐసిడిఎస్ పథకంలో అందరూ అంగన్వాడీ కార్యకర్తలు సక్రమంగా సమయపాలన పాటిస్తూ అంగన్వాడి కేంద్రాల నిర్వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు, సమర్థవంతమైన పోషకాహారం ఇవ్వడం జరుగుతుంది అని ప్రతి ఒక్క గర్భవతి, బాలింత అంగన్వాడీ కేంద్రాల నుంచి లబ్ధి పొందే అవకాశం ఉంది కాబట్టి సకాలంలో నమోదు చేసుకుని సమయపాలన పాటిస్తే ఆరోగ్యకరమైన జననాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పై కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి కిరణ్, నోడల్ ఆఫీసర్ వాసంతి పాల్గొన్నారు.



# ఇల్లంతకుంట ప్రాథమిక సహకార సంఘం
# ఎఫ్ పి ఓ గా గుర్తింపు

మనప్రజాప్రతినిధి//మానకొండూర్ తేదీ 15 జులై:రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇల్లంతకుంట సహకార సంఘం ఎఫ్ పి ఓ గా గుర్తింపు పొందిందని ఇల్లంతకుంట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గొడుగు తిరుపతి తెలియజేశారు. హైదరాబాద్ రాజేందర్ నగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ జయ శంకర్ ఆడిటోరియంలో అవేర్నెస్ ప్రోగ్రాం ఫర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఫస్ట్ ఇన్స్టాల్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ కాస్ట్ గ్రాంట్ టు 311 సెలెక్టెడ్ పీ ఎస్ సి ఎస్ సమావేశం లో రాష్ట్ర సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా మొదటి విడతగా మూడు లక్షల పదహారు వేలు రూపాయలు సహకార సంఘానికి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఏ ఎఫ్ ఎస్ సి ఓ బి చైర్మన్ కొండూరు రవీందర్ రావు, డి సి ఓ రామకృష్ణ, సూపర్డెంట్ రాజేంద్రప్రసాద్,సీఈవో చిట్టి రవీందర్ రెడ్డి సహకార సంఘాల చైర్మన్లు, సీఈవోలు,తదితరులు పాల్గొన్నారు.




-ఇల్లంతకుంట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గొడుగు తిరుపతి

# కందికట్కూర్ పాఠశాలలో
# బోనాల పండుగ సంబరాలు

మనప్రజాప్రతినిధి//మానకొండూర్ తేదీ 15 జులై:ఇల్లంతకుంట మండల లోని కందికట్కూర్ మండల ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థులు రాష్ట్ర పండుగ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకుంటారు అన్నారు. వర్షాలు బాగా కురవాలని పాడిపంటలు బాగా అభివృద్ధి చెందాలని జరుపుకునే పండుగ అన్నారు.ప్రజలంతా ఎట్లాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలని అమ్మవారిని గ్రామదేవతలను కోరుకుంటూ జరుపుకునే పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనువోజు రాజు,అంగన్వాడీ టీచర్ లక్ష్మి, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పేదల పెన్నిధి సీఎం సహాయనిధి
# సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 15: మెదక్ జిల్లా చేగుంట మండలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయనిధి, మంజూరు అయిన సుమారు 4,58,000/- వేల రూపాయల విలువగల 16 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ, నిత్యం,ప్రజా సంక్షేమం,నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా కృషి చేస్తానని, ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి నిరుపేదల ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు. అనారోగ్య సమస్యతో సతమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడు అనిల్ కుమార్
# శరీరంలోకి నాలుగు తూటాలు

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట /కొల్చారం, జులై 15:మారలి అనిల్ కుమార్ అంతకులను త్వరలోనే పట్టుకుంటాం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసులు ఘటన స్థలాన్ని పరిశీలించినమల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, మృతుని డెడ్ బాడీలోనాలుగు తూటాలు ఉన్నాయి మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మరలి అనిల్ కుమార్, నిన్న హైదరాబాద్ గాంధీ భవన్ నుండి ఇంటికి వస్తున్న క్రమంలో సోమవారం రాత్రి,గుర్తుతెలియని దుండగులు,త్రీ,టు రివాల్వ్ తో కాల్చి చంపినట్లు, మెదక్ ఎస్పి డివి శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో తెలిపారు, విషయం తెలుసుకుని సంఘటన స్థలాన్ని మల్టీజోన్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు,మృతుడు అనిల్ కుమార్,శరీరంలోకి నాలుగు తూటాలు ఉన్నట్టు,త్వరలోనే నిందితులను పట్టుకుని అదుపులోకి తీసుకుంటామని అన్నారు.



# తడి పొడి వ్యర్థాలపై అవగాహన కమిషనర్ వెంకట్ రెడ్డి

మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర: మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఇచ్చిన సూచనల మేరకు, ఈ సందర్భంగా చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు.చీర్యాల సాయి నగర్ కాలనీలో డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన, ఇంటింటికీ పొడి మరియు తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన గృహ కంపోస్టింగ్ అవగాహన గృహ స్థాయిలో సేంద్రీయ వ్యర్థాలను కంపోస్టింగ్ చేయడం ప్రోత్సహించడం.సింగిల్-యూజ్ ప్లాస్టిక్ అవగాహన - సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లను నివారించడంపై అవగాహన మైక్ తో ర్యాలి ప్రచారాలను నిర్వహించడం.వన మహోత్సవంలో భాగంగా మంగళవారం రోజున చీర్యాల గ్రామంలో మున్సిపల్ సిబ్బంది 600 పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలు పంచడం జరిగింది. చీర్యాల రోడ్డుకు ఇరుపక్కలో ఉన్న చెత్తను , మరియు పొదలు తొలగింపు చేయడం జరిగింది.చీర్యాల లో భూగర్భ మురికి కాలువలు శుభ్రం చేయడం మరియు నాలాలు పూడిక తీయడం జరిగింది. సాయి సిద్దార్థ నగర్ లో సీసీ రోడ్డు గుంతలు ఉన్నచోట సీసీ వేయడము జరిగింది. ఏబిసి సిప్రచారం జంతు జనన నియంత్రణ ఏబిసి కార్యక్రమంలో భాగంగా స్టెరిలైజేషన్ మరియు టీకా కార్యకలాపాలను నిర్వహించారు.వాణిజ్య లైసెన్స్ పరిశీలన రోజువారీ కార్యాచరణలో భాగంగా వాణిజ్య లైసెన్సుల పరిశీలన జరిగింది.దమ్మాయిగూడ ప్రభుత్వ పాటశాల 683 మంది విద్యార్థులకు బ్యాగ్స్,చెప్పులు యోగ మాట్స్ పంచడం జరిగింది.భువన్ సర్వే ఆస్తుల సర్వే నిర్వహణ, భువన్ యాప్ ద్వారా నమోదు చేయుటను మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేషం తనిఖీ చేశారు.ఇతర వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి, డీ ఈ ఈ ఎస్. బాల మురళి , మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేషం , సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు,కార్యాలయ సిబ్బంది, స్నేహ మహిళా సంఘం ఆర్పిఎస్ మహిళలు , మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.




# బీసీ రిజర్వేషన్ బిల్లు
# తక్షణమే షెడ్యూల్ 9 లో చేర్చాలి

సూర్యాపేట//మనప్రజాప్రతినిధి:తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరంలో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 103వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న విధంగానే 2025లో కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50% విద్యా ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బీసీలకు దళితులకు పక్కా ఇళ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యా హక్కు చట్టం ప్రకారం బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలని కార్పొరేట్ పాఠశాల కళాశాల యూనివర్సిటీలలో వీరందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఫీజులు చెల్లించే విధంగా ఈ పార్లమెంటు సమావేశాల్లోనే చట్ల సవరణ చేయాలని బీసీల ఆర్థిక అభివృద్ధికి చేతివృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమ నెలకొల్పడానికి చిరు మధ్య తరహా వ్యాపారులకు ఐదు లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు 50% సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని ఇందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వమే గ్యారెంటీగా ఉండాలని డిమాండ్ చేశారు ధర్నా కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బూర వెంకటేశ్వర్లు,చామల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిడుగురా కనకయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి జిల్లా ఉపాధ్యక్షులు నిగడాల వీరయ్య కొండ అన్నపూర్ణ మండవ నాగమణి కొమర్రాజు వెంకట్, సిరాపురపు శ్రీనివాస్ దేశ గాని హేమలత దేశ గాని సైదులు, పరికె భరత్ సైదమ్మ వెంకాయమ్మ సాదే నాగేశ్వరరావు అంతయ్య, రామినేని శ్రీరాములు, చిన్న సైదులు, నాగభూషణం పరికే శీను, సత్యం, సూరయ్య పాల్గొన్నారు



-బీసీ హక్కు సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్

# కరెంట్ షాక్ తో
# జూనియర్ అసిస్టెంట్ మృతి

మనప్రజాప్రతినిది//మెదక్ జిల్లా చేగుంట జులై 15 :చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మారిపల్లి శ్రీనివాస్ (38) తన సొంత వ్యవసాయ పొలం వద్ద, వరి నాట్లు వేస్తున్న సందర్భంగా, బోరు మోటర్ నడవకపోవడంతో, తాను స్టాటర్ రిపేర్ చేస్తుండగా, అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగిలి అక్కడికెక్కడ మృతి చెందాడు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు., మారిపల్లి శ్రీనివాస్ ప్రస్తుతం తుఫాన్ ఆర్డిఓ కార్యాలయంలో లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



# క్రీడా ప్రాంగణాలు ఇలా? ఆటలు ఆడేదెలా?

**-వసతులు గగనం, నిర్వహణ అస్తవ్యస్తం**
**-తుతు మంత్రాలుగా పరికరాలు ఏర్పాటు**
**-పలుచోట్ల మైదానాల్లో చెట్లు, గడ్డితో, వినియోగించుకోలేని మైనం**




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 15: గ్రామాల్లోని యువత, విద్యార్థిని, విద్యార్థులకు, ఆటలతో, ఆరోగ్యమైన జీవితం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం, 2022 జులై లో తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాంగణాల పేరుతో క్రీడా మైదానాలను ఆర్భాటంగా ప్రారంభించింది, క్రీడా మైదానాల్లో, వాలీబాల్, కోకో, కబడ్డీ, లాంగ్ జంప్, కోర్టులతోపాటు, వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు, అందులో భాగంగా చేగుంట మండలంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీలలో 23 క్రీడ మైదానాలు 50వేల రూపాయలు నుండి 70 వేల రూపాయలు వరకు వ్యయం వేచించి క్రీడ మేధానాలు ఏర్పాటు చేశారు, అంతవరకు బాగానే ఉన్నా, వాటిని ప్రజా ప్రతినిధులు, అధికారులు, పట్టించుకోకపోవడంతో, వాటి నిర్వహణ ఆయా గ్రామపంచాయతీలో అధ్వానంగా మారింది, అప్పుడు బోర్డులు ఏర్పాటు చేసి వదిలి వేయడంతో, ఇప్పుడు పలుచోట్ల క్రీడా ప్రాంగణాలు, నిరుపయోగంగా కనిపిస్తున్నాయి, చేగుంట మండల పరిధిలోని చాలా గ్రామాలలో ఊరికి రెండు కిలోమీటర్ల దూరాన క్రీడా ప్రాంగణాలు ఉండడంతో, ఆడుకునేందుకు, యువకులు, విద్యార్థిని విద్యార్థులు, ఎవరు ముందుకు రావడం లేదు, వీటి ఆలన,పాలన, పూర్తిగా కరువు అవడంతో అక్కడ పిచ్చి మొక్కలు పెరిగి, ఆటలకు పనికి రాకుండా దర్శనమిస్తున్నాయి, పలు గ్రామాలలో, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన రోజు నుండి ఇప్పటివరకు, ఒక రోజు కూడా క్రీడాకారులు వచ్చి ఆడిన దాఖలాలు లేవు, ఇప్పటికైనా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలతోపాటు, క్రీడాకారులకు, అందుబాటులో ఉండేలా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు కోరారు

# ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి



ఝరాసంగం జులై 15//మనప్రజాప్రతినిధి: కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి ఫీల్డ్ అసిస్టెంట్ లపై అధికారుల ఒత్తిళ్లు ఆపాలి మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ఝరాసంగం మండలం చీలపల్లి గ్రామంలో మూడు నెలల వేతనాలు రాకపోవడం,అధికారుల ఒత్తిళ్లు వలన పొంగిపోయి చనిపోయినటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ శివన్న కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపిడిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి.రామచందర్,ఎం.నర్సిములు మాట్లాడుతూ.. మూడు నెలల జీతాలు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో కుటుంబారంగా ఒత్తిడికి లోనై చనిపోయినటువంటి శివన్న కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో కీలకంగా పనులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు అంటే ప్రభుత్వానికి లెక్క లేదా అని ప్రశ్నించారు. 20 సంవత్సరాలుగా వారి జీవితకాలమంతా ప్రభుత్వానికి ఊడిగం చేసిన నెల నెల జీతాలు ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ లపై పని చేయండి జీతం అడగకండి అని చెప్పడం దుర్మార్గమైనటువంటిదని, అధికారులు విచ్చలవిడిగా మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, మూడు నెలల బకాయి వేతనాలను ఇవ్వాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు ఈశ్వర్,సంజీవ్,ప్రభాకర్, తాజుద్దీన్,నవీన్ తేజ, సిద్ధప్ప,రాజన్న, నరసింహులు, చక్రపాణి, వేణుగోపాల్, షరీఫ్ మొగులయ్య,రాణమ్మ, రాజేందర్, అనిల్, రాజు, వసంత్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# సదాశివపేట పట్టణంలో ఘనంగా కాశమ్మ తల్లి బోనాలు



సదాశివాపేట్ జులై 15 మన ప్రజా ప్రతినిధి :సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ కాశమ్మ తల్లి బోనాలను ఆశాడమాసాన్ని పురస్కరించుకొని కాలనీవాసులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మొదట బోనాలను మాణిక్ ప్రభు మందిరం నుండి దుర్గభవాని మందిరం వరకు ఉత్సహంగా డప్పు చెప్పుళ్లతో, పోతరాజుల విన్యాసాలతో, ఆటపాటలతో ఊరేగింపుతో నిర్వహించారు. తదుపరి కాశమ్మ కు మరియు మహంకాలమ్మకు బోనాలను సమర్పించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిర్ ఓదెల రాజేశ్వరి –మాణిక్ రావు, మాజీ చైర్మన్ మునిపల్లిసత్య నారాయణ, మాజీ కౌన్సిలర్లు గుండు రవి, కోవూరి శంకర్ గౌడ్, నాగరాజు, మాణిక్ ప్రభు ఆలయ కమిటీ అధ్యక్షులు చిదానందం, మన్నె విజయ్, బల్లెం భారతమ్మ, లక్ష్మయ్య, యస్. కిరణ్, మనోహర్, వైద్యం పవన్, మన్నె వెంకటేశం, బల్లెం శిరీష –రాజేష్, ఎం. ప్రభు, అమృతం స్వామి, కె.రఘు, విశ్వేశ్వర్, ఎ. శ్రీధర్, వాదోని చంద్రశేఖర్, పి. విజయ్ కుమార్, ఎం. హరీష్, గాజుల కృష్ణ, భూషణం, బాబు, కె. శంకర్, ధనమ్మ, ఉషా, మున్నేమ్మ, ఎం.అంజమ్మ, నరేష్, ప్రవీణ్, గాండ్ల సత్యం, ఇ. పాండు, కిషన్ మొదలగు వారు మరియు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే తపస్ లక్ష్యం






**-తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ**

మన ప్రజా ప్రతినిధి //మద్దూరు జూలై 15 మద్దూరు మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధ్యాయ తపస్ సభ్యత్వం రాష్ట్ర సేవ కన్వీనర్ నరసప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ పని చేస్తుందని, అన్నారు. మద్దూరు మండలంలో జరిగిన సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.ఈ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండలంలోని దోరేపల్లి, జాదవరావుపల్లి, నందిపాడు,చింతల్ దిన్నె, నాగంపల్లి, దమగ్నపురం, మండల కేంద్రంలోని పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుర్మయ్య, కనకప్ప మండల అధ్యక్షులు రవీందర్ నాయక్,గౌరవ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,మండల, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, బసంత్ రెడ్డి,కొత్తపల్లి గౌరవ అధ్యక్షులు విజయ్ రెడ్డి,తపస్ నాయకులు మోనేష్, హనుమంతు, భరత్, రాములు, నారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తుర్క కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గా షేక్ బడే సాహెబ్



సత్తుపల్లి మన//ప్రజాప్రతినిధి న్యూస్ జులై 15:తెలంగాణ తుర్కా కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ను నియమించడం జరిగింది. సోమవారం హైదరాబాదులో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ చేతులమీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది .ఈ సమావేశమునకు శాసనమండలి సభ్యులు అమీర్ అలీ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. సమావేశ అనంతరము రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ ను కలిసి తుర్క కాశల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నన్ను తుర్క కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి మా జిల్లా కమిటీ తరపున సభ్యులు షరీఫ్, రహీం,కరీమ్,బాదుషా,ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాసభలు జయప్రదం చేయండి




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 15:ఈనెల 19 20 తేదీల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు మధిర లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలు కు ఒకసారి జరిగే మహాసభల్లో మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలు ఉద్యమాలు నిర్మాణానికి సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేసేందుకు జరుగుతున్నాయి. మహాసభల్లో 600 మంది ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా పాల్గొంటారని ప్రతినిధులుగా ఎన్నికైన కామ్రేడ్స్ సకాలంలో హాజరుకావాలని ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి ఒక వంద సంవత్సరాలు అయిన నేపథ్యంలో జరుగుతున్న ఈ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన వివరించారు కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు ,టౌన్ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ ,టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, టౌన్ కమిటీ సభ్యులు రాజశేఖర్ పాల్గొన్నారు

# మహిళా భద్రత మా ముఖ్య బాధ్యత

-చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు
-చదివించడానికి





**తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలి**
**-ప్రజల రక్షణ కోసమే పోలీసులు:**
**-కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్**

మనప్రజాప్రతినిధికొండపాక/కుకునూరు పల్లి మండల్ :కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కుకునూరుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి గజ్వేల్ షీ టీం బృందం నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీం ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్స్, షీ టీం, యాంటీ హ్యూమేన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన కుకునపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీ టీం బృందం విద్యార్థి దశకీలకం జీవితంలో మళ్ళీ ఎప్పుడు రాదు ఏం సాధించాలన్న ఇప్పుడే నుండే ప్రాణాలుకలు తయారు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సాధించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమంతంగా ఉండాలన్నారు, చదువుకోవడం వలన భవిష్యత్ ఉన్నంతగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, అవగాహన కల్పించిన గజ్వేల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళ కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ మహేష్, కుకునూరు పల్లి ఎస్ఐలు సువర్ణ, జగదీశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని, లేనిపక్షంలో డయల్100 కాల్ చేసి తక్షణవే పోలీసులు సహాయం పొందాలని సూచించారు.మహిళలు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712667343, మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గొప్పగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ హేమలత, అధ్యాపకులు అజయ్ కుమార్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ కొత్తగా ఆసరా పెన్షన్లు ఇవ్వాలి

(గరిడేపల్లి జూలై 15 ప్రజాప్రతినిధి న్యూస్ ) :అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి రాగానే పెన్షన్ దారులందరికి పెన్షన్ పైసలు పెంచి ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికి అమలు చేయలేదని, కొత్తగా ఒక పెన్షన్ కూడా ఇవ్వలేదని,అర్హులైన అందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు గరిడేపల్లి



**-పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం మండలపరిషత్ అధికారులు రామకృష్ణ, బిక్షం లకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రాగానే వృద్ధాప్య వితంతు పెన్షన్లు గతంలో ఇస్తున్న రెండు వేల బదులుగా 4వేలు రూపాయలు ఇస్తామని వికలాంగులకు గతంలో ఇస్తున్న నాలుగు వేలకు బదులు 6వేలు ఇస్తామని,చెప్పిరెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అమలు చేయలేదని, మరియు ప్రభుత్వం అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని ఆయన అన్నారు.,కొత్తగా పెన్షన్లు ఇవ్వకుండా, అలాగే పాత పెన్షన్ దారులకు పెంచి ఇస్తామన్న పైసలను ఇవ్వకుండా జాప్యం చేయటం కరెక్ట్ కాదని, ప్రభుత్వం తాను ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ కడియాల అప్పయ్య,ఏఐటియుసి జిల్లా నాయకులుత్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, పోకల ఆంజనేయులు, ప్రధాని సైదులు, కుందూరు వెంకటరెడ్డి, గోధుమల ఈశ్వర చారి, నరసింహ చారి,పందిరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండబ్ల్యూఎస్ డీజేఎం ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర :నాగారం మున్సిపల్ పరిధి హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం బ్రహ్మ రెడ్డి గారికి నాగారం మున్సిపాలిటీకి చెందిన అన్ని కాలనీలకి దినం తప్పించి దినం తాగునీరు సప్లై ఇవ్వాలని కోరిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగారంలో కొన్ని కాలనీలకు 6 రోజులకు ఒకసారి తాగునీరు రావడం జరుగుతుందని, వాటర్ కొరత ఎక్కువైందని డిజిఎం బ్రహ్మారెడ్డి గారికి తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ సాయి కిరణ్ గౌడ్ , నాగారం మాజీ కౌన్సిలర్స్ వెంకట్ రెడ్డి ,హరిబాబు, సుమిత్ర సురేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , మాజేటి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి సంబరాలు ఘనంగా

**-స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు**
**-ముఖ్య అతిథులుగా తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి,దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఎస్ ఐ హరీష్ పాల్గొన్నారు**




మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి:అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామం లో సెర్ప్ ఏపీఎం అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించుకోవడం జరిగిం ది ఈ సందర్భంగా గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశనికి ముఖ్య అతిథులు మండల తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి మరియు దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఎస్ ఐ హరీష్ హాజరై వారు మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సంబంధించిన అన్ని అంశాలలో ముందుండాలని కోరారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలును కోటీశ్వరులు చేయడం లక్ష్యంతో అడుగులేస్తుంది మహిళలకు ప్రత్యేకంగా "ప్రమాద బీమా "కింద పది లక్షలు "లోన్ బీమా "కింద రెండు లక్షలు అందిస్తున్నారు ఇలాంటి ఇన్సూరెన్స్ కు మహిళలు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి చెల్లించవలసిన అవసరం లేదు వయస్సు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఈ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అదే విధంగా మహిళలు ఆర్థిక చేయూతను అందించుట కొరకు బ్యాంకుల ద్వారా మండల సమైక్యల ద్వారా మరియు గ్రామ సంఘాల ద్వారా లోన్స్ ఇవ్వడం జరుగుతుంది. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లిపిస్తూ ఆ బస్సులకే ఓనర్లను చేసిన చరిత్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఘనత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేస్తుంది. మహిళలను పెట్రోల్ బంక్ ఓనర్లను కాంగ్రెస్ పార్టీ లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మరా శ్రీధర్ మాజి సర్పంచ్ ప్రతాప్ ఎండోమెంటల్ డైరెక్టర్ వేల్పుల యాదగిరి పుద్దుజు ప్రభాకర్ చారి ఆత్మ కమిటీ డైరెక్టర్ బాల్ నర్సు ఎర్రోళ్ల భూంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆదర్శ పాఠశాలలో నమూనా ఎలక్షన్స్...

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :సమాజంలో ప్రజలు కలిగి ఉన్న స్వేచ్ఛ , ఓటు హక్కు వినియోగం, ఆ ఓటు హక్కు కు వున్న విలువ, ప్రజాస్వామ్యానికి ఉన్న గొప్పతనాన్ని చిన్న వయసు నుండే విద్యార్థులకు తెలియజేయాలనే ఆలోచనతో మంగళవారం రోజు కొండపాక మండల కేంద్రంలోఉన్న ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మాక్ (నమూనా) ఎలక్షన్స్ నిర్వహించామని తెలియజేసారు పాఠశాల ఉపాధ్యాయులు. ఎలక్షన్స్ నిర్వహణ నామినేషన్ ప్రక్రియతో మొదలుకొని అభ్యర్థుల ఎంపిక,గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పత్రాల ముద్రణ మొదలైనవి పూర్తి ఎలక్షన్ వాతావరణంలో వివిధ విభాగాల లకు ఎలక్షన్స్ నిర్వహించారు.స్కూల్ లీడర్స్,కల్చర్ లీడర్స్,స్పోర్ట్స్ లీడర్స్, ఎన్విరాన్మెంటల్ లీడర్స్, డిసిప్లేన్ లీడర్,గా వివిధ విభాగాలకు ఎలక్షన్స్ నిర్వహించగా ఓటర్లుగా విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఓటింగ్ ప్రక్రియ జరిపారు. మొదటి ఓటు హక్కు ను స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ వినియోగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి అంటే ఓటుఅనే హక్కును వజ్రాయుధం గా వాడుకుని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు ను సరైన అభ్యర్థులను ఓటు ద్వారా ఎన్నుకోవాలని తెలిపారు. ఓట్లు వేసి సరైన నాయకున్ని ఎన్నుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ అన్నారు. ఈ నమూనా ఎలక్షన్స్ ను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, భవిష్యత్తులో కూడా ఎన్నికల కోసము, ఓటుహక్కు యొక్క విలువను తెలుపుతూ పాఠశాలలో ఎలక్షన్లు నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఎలక్షన్స్ నిర్వహణ కు ముఖ్య కారకులైన సోషల్ డిపార్ట్మెంట్ టీచర్స్ ని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

